సాక్షి
గుంటూరు
మంగళవారం, 6, జూన్, 2023



మహంకాళి గుడి హుండీ లెక్కింపు

తాడేపల్లిరూరల్ : దుగ్గిరాల మండలం కంఠంరాజు కొండూరులోని మహంకాళి అమ్మవారి గుడి హుండీల ఆదాయం రూ.16,16,352 వచ్చింది.



నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: తెనాలి మార్కెట్ యార్డులో సోమవారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.2,000, గరిష్ట ధర రూ.3,400, మోడల్ ధర రూ.2,600 వరకు పలికింది.



దుర్గమ్మ సన్నిధిలో భారతీ స్వామి

విజయవాడపశ్చిమ: ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను కర్ణాటక శివగంగలోని శృంగేరీ పాలిత శివగంగ పీఠం పీఠాధిపతి పురుషోత్తమ భారతీ స్వామిజీ సోమవారం దర్శించుకున్నారు.

మృత్యువేగం

- ట్రాక్టర్ బోల్తాపడి ఏడుగురు దుర్మరణం
- మృతులంతా మహిళలే
- కొండేపాడు ఊరంతా విషాదం
- 22 మందికి గాయాలు
- శుభకార్యానికి వెళ్తుండగా దుర్ఘటన
- డ్రైవర్ అతివేగమే కారణం

ఆనందాలు అంతలోనే ఆవిరయ్యాయి. అప్పటివరకు చెప్పుకున్న ముచ్చట్లు ఆర్తనాదాలయ్యాయి. బంధువుల ఇంట శుభకార్యానికి సంతోషంగా బయలుదేరిన ఆ కుటుంబాల్లో పెను విషాదం రేగింది. ఏడు ప్రాణాలు మృత్యుఒడిలో బోల్తాపడ్డాయి. మరో 22 మంది క్షతగాత్రులయ్యారు. ఈ హృదయ విదారక ఘటన ప్రత్తిపాడు మండలం వట్టిచెరుకూరు వద్ద జరిగింది. ట్రాక్టర్ డ్రైవర్ అతివేగం వల్ల కొండేపాడు ఊరుఊరంతా విషాదంలో మునిగిపోయింది.



దుర్ఘటనలో మరణించిన వారిని ట్రాక్టర్ ట్రక్కులో గుంటూరు జీజీహెచ్‌కు తరలిస్తున్న దృశ్యం

ప్రత్తిపాడు/నగరంపాలెం (గుంటూరు వెస్ట్): కొండేపాడు దళితవాడకు చెందిన సుమారు 30 మందికి పైగా మహిళలు సోమవారం మధ్యాహ్నం పొన్నూరు మండలం జూపూడిలో పుష్పాలంకరణ వేడుకకు వెళ్లేందుకు ట్రాక్టర్‌పై బయల్దేరారు. డ్రైవర్ వాహనాన్ని అతివేగంగా నడపటంతో అదుపుతప్పి వట్టిచెరుకూరు శివారు పెట్రోలు బంకు సమీపంలో పక్కనున్న కాలువలోకి దూసుకెళ్లి తిరగబడింది. దీంతో ట్రాక్టర్ ట్రక్కు కింద నలిగిపోయి మిక్కిలి నాగమ్మ (55), గనికపూడి మేరమ్మ (50), గనికపూడి రత్నకుమారి (55), కట్టా నిర్మల (55), గనికపూడి సుహాసిని (40), మామిడి ఝాన్సీ రాణి (46) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన గనికపూడి సలోమి (55)ని గుంటూరు జీజీహెచ్‌కు తరలించగా, చికిత్స పొందుతూ అక్కడ మృతి చెందింది.

ఉపాధి పనులకు వెళ్లి వచ్చి..

గ్రామంలోని దళితవాడకు చెందిన 30 మంది మహిళలు ఉదయం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులకు వెళ్లారు. పనుల అనంతరం పుష్పాలంకరణ వేడుకకు వెళ్లాలని ముందుగానే నిర్ణయించుకున్నారు. మధ్యాహ్నం గ్రామం నుంచి ట్రాక్టర్‌లో బయల్దేరారు. అప్పటికే ఎండతీవ్రత ఎక్కువగా ఉండటంతో మార్గమధ్యలో రోడ్డు పక్కన ట్రాక్టర్‌ను నిలిపి సోడాలూ తాగారు. ఆపై ముందుకు కదిలిన నిమిషాల వ్యవధిలోనే ఘోర ప్రమాదం జరిగింది.



ప్రమాద స్థలంలో క్షతగాత్రుల హాహాకారాలు

ప్రాణనష్టం తగ్గించిన పొక్లెయినర్

ప్రమాదం జరిగిన సమయంలో ట్రాక్టర్‌లో 30 మందికిపైగా ఉన్నారు. ఒక్కసారిగా ట్రాక్టర్, ట్రక్కు బోల్తా పడటంతో సుమారు ఇరవై మందికిపైగా ట్రక్కు కింద చిక్కుకుపోయారు. ఆ సమయంలో పెట్రోల్ బంకు పక్కనే పొక్లెయినర్ ఉండటంతో స్థానికులు దాని సాయంతో ట్రక్కును పైకిలేపి వెంటనే క్షతగాత్రులను బయటకు తీశారు. లేకుంటే మృతుల సంఖ్య మరింత పెరిగేదని స్థానికులు చెబుతున్నారు.

దూకేసిన ట్రాక్టర్ డ్రైవర్..

ట్రాక్టర్ నుంచి పక్కకు దూకేసి డ్రైవర్ తన ప్రాణాలను కాపాడుకున్నాడు. అతివేగం వల్ల ఒక్కసారిగా వాహనం అదుపుతప్పడంతో ప్రాణభయంతో ట్రాక్టర్ నడుపుతున్న 23 ఏళ్ల యువకుడు స్టీరింగ్ వదిలేసి, రోడ్డుపైకి దూకేశాడు. స్వల్పంగా గాయపడిన డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

రోదనలతో మిన్నంటిన జీజీహెచ్

గుంటూరు జీజీహెచ్ మృతుల కుటుంబీకుల రోదనలతో మిన్నంటింది. తల్లి చనిపోయిందని ఒకరు, సోదరి మరణించిందని మరొకరు గుండెలవిసేలా రోదించారు. స్ట్రెచర్లపై నిర్జీవంగా పడిఉన్న మృతదేహాలను చూసి కన్నీటి పర్యంతమయ్యారు. ఈ దృశ్యాలు చూపరుల హృదయాలను ద్రవింపజేశాయి.

ప్రజాప్రతినిధుల పరామర్శ

జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, మాజీ హోంమంత్రి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత, ఎమ్మెల్యే ముస్తఫా, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాలరెడ్డి, గుంటూరు డెప్యూటీ మేయర్లు బాలవజ్రబాబు, షేక్ సజిలా, వైఎస్సార్ సీపీ నేత మేకతోటి దయాసాగర్ తదితరులు ఆస్పత్రికి వచ్చి బాధితులను పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతదేహాలను పరిశీలించారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించే వరకు అక్కడే ఉండి వైద్యులు, పోలీసులకు సూచనలు చేశారు. అనంతరం మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు.

జిల్లా యంత్రాంగం అంతా జీజీహెచ్ వద్దే

కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి, ఎస్పీ కె.ఆరిఫ్‌హఫీజ్ పలువురు జిల్లా అధికారులు జీజీహెచ్ వద్దకు చేరుకున్నారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. అప్పటికప్పుడు తక్షణ సహాయక చర్యలు చేపట్టారు. వైద్యాధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేశారు. వీల్‌చైర్లు, స్ట్రెచర్లు అందుబాటులో ఉండేలా పర్యవేక్షించారు.

క్షతగాత్రుల పరిస్థితి మెరుగ్గానే..

22 మంది క్షతగాత్రుల పరిస్థితి మెరుగ్గానే ఉందని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ప్రభావతి తెలిపారు. సాధ్యమైనంత త్వరగా కోలుకునే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. మెరుగైన చికిత్స అందిస్తున్నట్టు వివరించారు.

గాయపడిన వారు..

ప్రమాదంలో 22 మంది గాయపడ్డారు. జి.బుజ్జి, డి.వర్ధిని, జె.కుమారి, ఎం.పద్మ, ఎం.వజ్రమ్మ, ఆర్.సుబ్బమ్మ, జి.సుజాత, జె.ఆనందకుమారి, ఎస్.నాగమ్మ, ఎం.అరుణకుమారి, డి.ఉషారాణి, జి.కాంతమ్మ, ఎం.విక్టోరియా, ఎం.సుజాత, ఎం.హన్సిక, జి.రత్నకుమారి, కె.ఆనందమ్మ, జె.సంతోషమ్మ, డి.జయమ్మ, ఏసుమణి, కె.కుసుమ, డి.కరుణకుమారి గాయపడినవారిలో ఉన్నారు. వీరిని చికిత్స నిమిత్తం 108 వాహనాల్లో గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు.

దురదృష్టకర ఘటన : అంబటి

జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ ఘటన చాలా దురదృష్టకరమని పేర్కొన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు.

కలచివేసిన ఘటన : సుచరిత

మాజీ హోంమంత్రి, ఎమ్మెల్యే మేకతోటి సుచరిత మాట్లాడుతూ ఏడుగురి మృతి కలచివేసిందని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. ప్రమాదంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని, మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.లక్ష, స్వల్ప గాయాలైన వారికి రూ.25 వేలు చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారని వివరించారు. బాధితులకు తక్షణమే ఆదుకోవాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించేలా సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారని సుచరిత వెల్లడించారు.



బోల్తాపడిన ట్రాక్టర్

కొడుకులను ఒంటరి చేసి..



మామిడి ఝాన్సీరాణి, లక్ష్మణరావు దంపతులకు ఇద్దరు కుమారులు. ఝాన్సీరాణి భర్త మూడేళ్ల కిందట మృతిచెందాడు. అప్పటి నుంచి ఝాన్సీరాణి రెక్కలు ముక్కలు చేసుకుని కూలి పనులు చేసుకుంటూ కొడుకులను చదివించింది. ఇటీవలే వారిద్దరికీ ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలొచ్చాయి. ఒకరు హైదరాబాద్‌లో, మరొకరు గుంటూరులో ఉద్యోగం చేస్తున్నారు. ఇప్పుడిప్పుడే ఎదుగుతున్నారు. సొంతిల్లు కట్టుకుని కొడుకులిద్దరికీ పెళ్లి చేద్దామని అనుకుంటుంది. ఇంతలోనే ప్రమాదంలో మరణించింది. తల్లి మరణంతో కొడుకులిద్దరూ గుండెలవిసేలా విలపిస్తున్న తీరు గ్రామస్తులను కలచివేసింది.

సొంత ఇల్లు లేక రోడ్డు పైనే..



గనికపూడి సుహాసిని, రత్నబాబులది చిన్న కుటుంబం. భార్యాభర్తలిద్దరూ కూలి పనులు చేసుకుంటూ ఒక్కగానొక్క కుమార్తెను చదివించుకుంటున్నారు. ఇటీవలే కుమార్తె పదో తరగతి పాసైంది. ఆమెను ఇంకా పెద్ద చదువులు చదివించాలని, త్వరలోనే ఇల్లు కట్టుకోవాలని కలలు కంటున్నారు. కూలి పనులు చేసే వీరు ప్రస్తుతం అద్దె ఇంట్లో ఉంటున్నారు. సుహాసిని మరణించడంతో భర్త, కూతురి వేదన వర్ణణాతీతంగా ఉంది. సొంత ఇల్లు లేకపోవడంతో భార్య మృతదేహాన్ని బంధువుల ఇంటి వద్ద రోడ్డుపైనే మంచంపై ఉంచాల్సిన దుస్థితి ఉండడంతో భర్త గుండెలవిసేలా రోదిస్తున్నాడు.

తోడుకోడళ్లు.. మృత్యువులోనూ తోడుగా



మృతిచెందిన గనికపూడి రత్నకుమారి (ఫైల్), సలోమి (ఫైల్)

ఒకే కుటుంబానికి చెందిన తోటి కోడళ్లను మృత్యువు మింగేసింది. గనికపూడి సుందరరావు, గనికపూడి శాంసోన్‌లు అన్నదమ్ములు. సుందరరావు రత్నకుమారిని, శాంసోన్ సలోమిని వివాహం చేసుకున్నారు. పక్కపక్క ఇళ్లలోనే ఉంటున్నారు. సోమవారం మధ్యాహ్నం శుభకార్యానికి తోటికోడళ్లు రత్నకుమారి, సలోమిలు కలిసే బయల్దేరారు. ప్రమాదంలో మృత్యువు ఇద్దరినీ బలితీసుకుంది. దీంతో ఆ రెండు కుటుంబాలు ఆడ దిక్కును కోల్పోవాల్సి వచ్చింది. రత్నకుమారి కుమారులు కృష్ణబాబు, రత్నకుమార్‌కు వివాహాలయ్యాయి. సలోమికి అనిల్, వంశీ ఇద్దరు కుమారులు కాగా, పెద్దకుమారుడు ప్రమాదంలో గాయపడి నడవలేని స్థితిలో ఉండటంతో, చిన్నకుమారుడు వంశీకి మూడు నెలల కిందటనే వివాహం చేశారు.

అయ్యో ఇక.. అమ్మ కూడా లేదు



మంచంపై దివ్యాంగుడైన సుబ్బారావు ఇన్‌సెట్ నిర్మల(ఫైల్)

అసలే నడవ లేని కొడుకు. దివ్యాంగుడైన అతడికి ఇరవై పదుల వయస్సులోనూ అన్నీ తానై చంటిబిడ్డలా చూసుకునే తల్లి కట్టా నిర్మల మృత్యువాత పడింది. నిర్మల భర్త గతంలోనే కన్నుమూశాడు. వీరికి నలుగురు సంతానం. ముగ్గురు కుమార్తెలకు పెళ్లిళ్లయ్యాయి. కొడుకు సుబ్బారావు దివ్యాంగుడు కావడంతో నిర్మల కూలి పనులు చేసుకుంటూ బిడ్డను కంటికి రెప్పలా చూస్తుంది. నిర్మల మరణించిన విషయం తెలియక ముసిముసి నవ్వులతో కుమారుడు మంచంపైనే పడి ఉండటం గ్రామస్తుల గుండెలను పిండేసింది. ఆ దివ్యాంగుడు పరిస్థితి ఏమిటోనని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పనులకు వెళ్లి వచ్చి.. పైలోకాలకు



మరణించిన మిక్కిలి నాగమ్మ (ఫైల్), మేరమ్మ (ఫైల్)

మిక్కిలి నాగమ్మ, గనికపూడి మేరిమ్మలది నిరుపేద కుటుంబాలు. రెక్కాడితేగానీ డొక్కాడని జీవితాలు. మండుటెండలు, వడగాడ్పులను సైతం నెట్టుకుని ఉపాధి పనులకు వెళ్లి వచ్చి శుభకార్యానికి బయల్దేరిన వీరిని దారిలో కాపుకాసిన మృత్యువు కాటేసింది. దీంతో వీరిద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. నాగమ్మకు భర్త, కుమార్తె ప్రమీళ ఉన్నారు. మేరమ్మకు భర్త, ఇద్దరు పిల్లలు అమ్మాయి, అబ్బాయి ఉన్నారు.

న్యూస్‌రీల్

ఆర్టీసీ జిల్లా అధికారిగా రవికాంత్ బాధ్యతల స్వీకరణ



పాత గుంటూరు: ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారిగా ఎం.రవికాంత్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన నెల్లూరు డెప్యూటీ సీటీఎంగా విధులు నిర్వహిస్తూ బదిలీపై గుంటూరుకు వచ్చారు. ఇప్పటి వరకు జిల్లా ప్రజా రవాణా అధికారిణిగా పనిచేసిన జి.విజయగీత బదిలీపై విజయవాడ ఆర్టీసీ ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. రవికాంత్‌కు పలువురు ఉద్యోగులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

బాలలను పనిలో పెట్టుకుంటే చర్యలు

నెహ్రూనగర్(గుంటూరు ఈస్ట్): బాలలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవని ఐసీడీఎస్ పీడీ బి.మనోరంజని పేర్కొన్నారు. జూన్ 1 నుంచి ఇప్పటి వరకు 30 మంది బాల కార్మికులను గుర్తించామని, వీరిలో 28 మందిని వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి అప్పగించామని, మిగిలిన ఇద్దరికి తాత్కాలిక వసతి గృహంలో ఆశ్రయం కల్పించామని వివరించారు. ఆమె మాట్లాడుతూ గుర్తించిన బాల కార్మికులను పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు చేపట్టనున్నట్టు వెల్లడించారు.

కానుకలు కురి'పించెను'




నెహ్రూనగర్(గుంటూరు ఈస్ట్): గుంటూరు జిల్లాలో వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ ప్రక్రియ సోమవారంతో ముగిసింది. వలంటీర్లు ఇంటి ముంగిటకే వెళ్లి లబ్ధిదారులకు నగదు అందించారు. సోమవారం సాయంత్రం నాటికి 98.91 శాతం పంపిణీ పూర్తయింది. ఈనెలలో 2,51,264 మంది లబ్ధిదారులు ఉండగా ప్రభుత్వం రూ.69.02 కోట్లు కేటాయించింది. సోమవారం సాయంత్రానికి 2,48,517 మంది లబ్ధిదారులకు రూ.68.26 కోట్లు అందజేశారు.

పిల్లల్లో అతిసార మరణాలు తగ్గింపే లక్ష్యం

డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రావణ్‌బాబు

గుంటూరు మెడికల్: ఐదేళ్లలోపు పిల్లల్లో అతిసార కేసులు నివారించి, మరణాలను తగ్గించడమే లక్ష్యంగా అతిసార నియంత్రణ పక్షోత్సవాలు జిల్లా వ్యాప్తంగా ఈనెల 5 నుంచి 17 వరకు నిర్వహించనున్నట్టు డీఎంహెచ్ఓ డాక్టర్ అమర్తలూరి శ్రావణ్‌బాబు తెలిపారు. ప్రతి ఆరోగ్య , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సోమవారం నుంచి ఈ కార్యక్రమం జరుగుతోందని పేర్కొన్నారు. ప్రతి సచివాలయం, అంగన్‌వాడీ, ఆరోగ్య కేంద్రాలలో జింక్, ఓఆర్‌ఎస్ కార్నర్లను ఏర్పాటు చేశామన్నారు. అంగన్‌వాడీ, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొని అతిసారంతో బాధపడే వారికి జింక్ మాత్రలు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందజేయాలని సూచించారు.

సాగర్ నీటిమట్టం



విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం సోమవారం 520.50 అడుగుల వద్ద ఉంది. జలాశయం నుంచి ఎస్‌ఎల్‌బీసీకి 900 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్‌కు వచ్చే నీటి చేరిక పూర్తిగా నిలిచిపోయింది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 809.60 అడుగుల వద్ద ఉంది.

అమరేశ్వరస్వామి ఆలయం ఈఓగా వేముల గోపి



పెదకూరపాడు: అమరావతి బాల చాముండికా సమేత అమరేశ్వరస్వామి దేవస్థానం ఈఓగా వేముల గోపి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న ఈవో సునిల్ ఉండవల్లి గ్రూపు టెంపుల్‌కు బదిలీ అయ్యారు. కోటప్పకొండ ఈఓగా ఉన్న వేముల గోపి అమరేశ్వరస్వామి దేవస్థానానికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా వేముల గోపి మాట్లాడుతూ ఆలయం అభివృద్ధికి, సదుపాలయ కల్పనకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత

గుంటూరు వెస్ట్: ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవీఎస్‌బీజి పార్థసారథి చెప్పారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, జిల్లా అటవీశాఖ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన గ్రీన్ ర్యాలీని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మొహమ్మద్ ముస్తఫాతో కలిసి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పార్థసారథి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మనిషి స్వయంకృతాపరాధంతోనే ప్రకృతి విలయం సృష్టిస్తున్నాడని పేర్కొన్నారు. భావితరాలు బాగుండాలంటే ఇప్పటి నుంచే పాఠశాలల్లో చిన్నారులకు పర్యవరణ ప్రాముఖ్యాన్ని వివరించాలని సూచించారు. ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు, వస్తువుల వాడకాన్ని ఇప్పటికే ప్రభుత్వం చాలా వరకు నియంత్రించిందన్నారు. అయినా కొందరు సింగిల్ యూజ్, క్యారీ బ్యాగులు వాడుతున్నారని చెప్పారు. అనంతరం ర్యాలీ హిందూ కళాశాల వరకు కొనసాగింది. కార్యక్రమంలో జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ నారాయణ, జిల్లా అటవీశాఖ అధికారి కేఎం బాషా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



గ్రీన్ ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి పార్థసారథి, ఎమ్మెల్యే ముస్తఫా

అర్జీల పరిష్కారం వీలు కాకుంటే స్పష్టంగా చెప్పాలి

అధికారులకు కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి ఆదేశం

గుంటూరు వెస్ట్: అర్జీల పరిష్కారం వీలు కాకపోవతే కారణాలను స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ చిన్నచిన్న అర్జీల పరిష్కారంలో కొందరు సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. అర్జీదారులు కొందరు కోర్టులకు వెళ్లడానికి కారణం కూడా అవగాహన లోపమేనన్నారు. అందుకే సమస్య ఎటువంటిది, ఎవరి పరిధి కూడా గుర్తించాలన్నారు. స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమాల ద్వారా గ్రామ స్థాయి నుంచే అనేక సమస్యలు తక్కువ సమయంలో పరిష్కరించగలుగుతున్నామని తెలిపారు. అనంతరం వచ్చిన 162 అర్జీలను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి, డీఆర్వో చంద్రశేఖరరావు పరిశీలించారు.



అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జేసీ రాజకుమారి

12న క్రోసూరుకు సీఎం వైఎస్ జగన్

క్రోసూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 12న క్రోసూరుకు రానున్నారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీగా హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పిలుపునిచ్చారు. సోమవారం చుక్కల భూముల పట్టాల పంపిణీ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే సభలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఈనెల 12న క్రోసూరుకు రానున్నారని వివరించారు. మోడల్ స్కూల్ ఆవరణలో జగనన్న విద్యా కానుక నిధులు విడుదల చేస్తారని పేర్కొన్నారు. అనంతరం రూ.215 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసి బహిరంగ సభలో పాల్గొంటారని చెప్పారు.

విలువలే 'ఇల్లు'వెత్తు ఆస్తి

- ఇంటిస్థల పట్టా వెనక్కి ఇచ్చిన మహిళ
- ఇప్పటికే ఇల్లు ఉందని అధికారులకు లేఖ
- అర్హులకు ఇవ్వాలని విజ్ఞప్తి
- ఆదర్శమూర్తి నిజాయితీని కొనియాడుతున్న పేదలు



కనకదుర్గ

మంగళగిరి: విలువలే నిలువెత్తు ఆస్తి అని ఆ మహిళ నిరూపించారు. తనకు ప్రభుత్వం ఇచ్చిన ఇంటిస్థల పట్టాను వెనక్కి ఇస్తూ అధికారులకు లేఖ రాశారు. తనకు ఇప్పటికే ఇల్లు ఉందని, ఈ స్థలం పేదలకు దక్కేలా చూడాలని కోరారు. ఆమె నిజాయితీని అధికారులు, పేదలు ప్రశంసిస్తున్నారు. అసలేం జరిగిందంటే.. నగర పరిధిలోని యర్రబాలెంకు చెందిన దండిభొట్ల నాగసీత కనకదుర్గ 2019లో సొంతింటి కోసం దరఖాస్తు చేసుకోవడంతో ప్రభుత్వం అర్హురాలిగా గుర్తించింది. ఆ తర్వాత ఆమె భర్త సుబ్రమణ్య శర్మ పేరుతో 100 చదరపు గజాల స్థలం కొని బ్యాంకు రుణం తీసుకుని ఇల్లు నిర్మించుకున్నారు. అప్పటికే ఇంటి స్థలానికి అర్హురాలిగా ఎంపికైన కనకదుర్గ పేరుతో అధికారులు ఇంటిస్థల పట్టాను మంజూరు చేశారు. ఇటీవల పట్టాల పంపిణీ కార్యక్రమంలో అందించారు. అయితే తనకు సొంతిల్లు ఉందని, పేదలకు చెందాల్సిన సెంటు స్థలం తాను పొందడం భావ్యం కాదని భావించిన కనకదుర్గ ఆ పట్టాను వెనక్కి ఇస్తూ అధికారులకు లేఖ రాశారు.

అనర్హులైనా..

అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా ఇల్లు లేని పేదలకు ప్రభుత్వం స్థల పట్టాలు మంజూరు చేస్తోంది. అయితే వీటిని అనర్హులూ తీసుకుంటున్నారు. అప్పటికే తమ పేరు మీద ఆస్తులు, స్థలాలను ఇంట్లో వేరేవారి పేరు మీదకు మార్చి ఇంటిస్థలం, టిడ్కో గృహ పట్టాలు పొందుతున్నారు.

- నగరంలోని ఇందిరానగర్‌కు చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడు ఇప్పటికి మూడు పార్టీలు మారి ప్రస్తుతం టీడీపీ కండువా కప్పుకున్నాడు. ఆయనకు అనేక ఆస్తులున్నా తల్లి పేరున ఏ ఆస్తి లేకుండా చేసి టిడ్కో ఇల్లు పొందాడు. ఈ ఉదంతం నగరంలో చర్చనీయాంశమవుతోంది.
- కమర్షియల్ కాంప్లెక్స్‌తోపాటు నగరంలో మరో రెండు ఇళ్లు ఉన్న ఓ వ్యక్తి తన భార్య పేరున టిడ్కో ఇల్లు పొందడం గమనార్హం.
- యర్రబాలెంలో రెండు అంతస్తుల డాబాలో ఉండే ఓ మహిళ తనకు నెలకు రూ.25వేల వరకు అద్దెల రూపంలో ఆదాయం వస్తున్నా.. ఇంటిస్థల పట్టాను పొందారు. ఇలా అనేక మంది తమ పేర్ల మీద ఆస్తులు లేకుండా చేసుకుని ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే స్థలాలను అర్హులకు దక్కకుండా కాజేస్తున్నారు. ఇవన్నీ తెలిసినా నిబంధనల వల్ల అధికారులూ ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది. కనకదుర్గను ఆదర్శంగా తీసుకుని అనర్హులు పొందిన ఇంటి స్థల పట్టాలను వెనక్కి ఇవ్వాలని అధికారులు, ప్రజలు కోరుతున్నారు.

అనర్హులు ఉంటే పట్టాలు రద్దుచేస్తాం

పేదల ఇళ్ల స్థలాలను అనర్హులు పొంది ఉంటే కచ్చితంగా పట్టా రద్దు చేసి చర్యలు తీసుకుంటాం. అనర్హులను ఎంపిక చేసిన సిబ్బందిపైనా చర్యలు తప్పవు. అనర్హులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పట్టాలు వెనక్కి ఇచ్చి పేదలకు దక్కేలా సహకరించాలి. ఇంట్లో ఎవరికైనా స్థలం, ఆస్తి ఉండి స్థలాలు పొందిన అనర్హులు వెంటనే పట్టాలు వెనక్కి ఇవ్వాలి.

– జీవీ రామ్‌ప్రసాద్, తహసీల్దార్, మంగళగిరి

సాక్షి ఉద్యోగ అవకాశాలు

VNR COLLEGE OF ENGINEERING
GBC Road, Opp Teachers Colony, Ponnur-522124.
Mobiles: 9177367189, 8096951461
WANTED STAFF & FACULTY
Walk in Interview (11-06-2023)
Time : 10:00 AM to 4:00 PM
Venue: VNR College of Eng, Ponnur
Wanted Professors, Associate Professors, Assistant Professors and Lecturers for Diploma for Civil, Mech, EEE, ECE, CSE, AIML, English, Mathematics, Physics, Chemistry, MBA, and also Lab Technicians for all Branches & System Admin.
Walk in for Interview and Demo Along with all original Certificates

WANTED TEACHERS
36 years of Institution which is situated in 3 acres of land with good infrastructure is looking for qualified & experienced high school teachers
SCIENCE / MATHS / ENGLISH / P.E.T
Salary as per experience & fluency in english
Salary Rs. 10,000/- to 30,000/-
Attend interview on 08.06.2023 (Thursday)
SRINIVASA HIGH SCHOOL
pedanandipadu, Guntur (Dist)
Principal : 7997990493 Office : 9059706306

PRIYADARSHINI GROUP OF INSTITUTIONS
(Guntur & Tenali)
(Engineering, M. Tech, MBA, Diploma & Pharmacy)
Tel : 9133331965, 9908245123, 9985549883, 9985362863
E-mail : pitmguntur2023@gmail.com
WALK-IN INTERVIEWS
Priyadarshini Group of Institutions invite Applications for the following positions. You can walk in with your resume, all the certificates in original along with 2 passport photos on 07 & 08-06-2023 Wednesday & Thursday. Eligibility, Qualifications & Salary are as per AICTE Norms.

Dept/Specialization	Position
CSE/CIVIL/EEE/Mech./ECE/MBA/ Mathematics/English/Physics/Chemistry	Professors, Associate & Asst. Professors
B. Pharmacy/Pharma-D/ M. Pharmacy	
Diploma(CSE,Civil,EEE,Mech.,ECE)	Lecturers

Non Teaching : Placement Officer, Administrative Officer, Physical Director, Office Staff, Hostel Wardens, Bus Drivers
Venue of the Interviews
Guntur Campus : 5th Mile, Pulladigunta, Vatticherukuru Mandal, on Guntur - Prathipadu - Parchur Road.
Tenali Campus : Chintalapudi, Duggirala Mandal, on TENALI - VIJAYAWADA Road. Sd/- CHAIRMAN

కుల, మతాలకు అతీతంగా ప్లాట్ల పంపిణీ

తాడేపల్లిరూరల్: ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన దగ్గర నుండి రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా పనిచేస్తూ పేదలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి పని చేస్తున్నారని మంగళగిరి శాసనసభ్యులు ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) అన్నారు. సోమవారం ఎంటీఎంసీ పరిధిలోని ఉండవల్లి, కుంచనపల్లిలో నివాస స్థలాలను లేని పేద అక్కచెల్లెమ్మలకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని కృష్ణాయపాలెంలో నిర్వహించారు. ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం ఎన్టీఆర్ జిల్లా, గుంటూరు జిల్లాలోని 50 వేల అక్కా చెల్లెమ్మలకు నివాస స్థలాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉండవల్లి వైఎస్సార్‌సీపీ నాయకులు దంటు బాలాజీ రెడ్డి, తంబి,


లబ్ధిదారులకు పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆర్కే

బుర్రముక్కు భాస్కరరెడ్డి, కళ్ళం సాంబిరెడ్డి, కుంచనపల్లి వైఎస్సార్‌సీపీ కన్వీనర్ మిరియాల రాంబాబు, మాజీ వైస్ ప్రెసిడెంట్ అమరా నాగయ్య, డేవిడ్, గద్దం తాతయ్య, సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ

కొరిటెపాడు(గుంటూరు): సొంత ఇంటిని శుభ్రంగా ఉంచుకున్నట్లుగానే పరిసరాల పరిశుభ్రత పాటించాలని బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అంబటి మురళీకృష్ణ సూచించారు. పట్టాభిపురంలోని బజరంగ్ కార్యాలయంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా 'పర్యావరణ పరిరక్షణకు బజరంగ్ శపథం' ప్రతిజ్ఞ సోమవారం బజరంగ్ సిబ్బంది, సభ్యులు, కార్మికులతో చేయించారు. ఆయన మాట్లాడుతూ సమస్త మానవాళికి, సకల జీవ జాతులకు ఆశ్రయమైన భూమి తల్లి, మానవాళి నిర్లక్ష్యానికి, బాధ్యతా రాహిత్యానికి గురై జీవ జాలానికి భవిష్యత్‌లో మనుగడకు అవసరమైన ప్రకృతి వనరులను అందించలేనంటూ రోదిస్తోందని చెప్పారు. పర్యావరణంపై మనం చూపించే అశ్రద్ధ భవిష్యత్ తరాలకు శాపంగా మారనుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్‌ను సాధించాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయ సాధనలో, ఆయన అడుగు జాడల్లో బజరంగ్ జగన్నామ సంక్షేమ సంవత్సరం కార్యక్రమంలో భాగంగా అనేక పర్యావరణ హిత కార్యక్రమాలను బజరంగ్ ఫౌండేషన్ చేపట్టి విజయవంతంగా నిర్వహించినట్లు వివరించారు. ప్రజా సమూహాల నిరంతర వినియోగంలో ఉండే పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలలో బజరంగ్ చేపట్టిన ప్లాస్టిక్ ఏరివేత కార్యక్రమాలు ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ అవగాహన పెంపుదలలో ఎంతో సమర్థవంతంగా పనిచేసిందన్నారు. భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలను అమలు చేయాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. బజరంగ్ ఫౌండేషన్ నిర్మాణ రంగ కార్యకలాపాలలో కూడా పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతకు అత్యున్నత స్థాయి ఆశయంగా భావించి, ఇప్పటికే సంస్థ నిర్మాణ ఆవరణకు గ్రీన్ గ్రేస్(హరితావరణం) అన్న నామకరణం చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా మొత్తం స్థలంలో మొక్కలను పెంచడానికి, పచ్చిక బయలు ఏర్పాటు చేయడానికి 60 శాతం భూమిని కేటాయించడం జరిగిందని గుర్తుచేశారు. ఈ చర్యలే బజరంగ్ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమ నిబద్ధతను తెలియజేస్తాయని చెప్పారు. ప్రతి పౌరుడు ప్రకృతిని పరిరక్షించడం సొంత ఇంటిని శుభ్రంగా ఉంచడంగా భావించాలని, స్వీయ నియంత్రణ చేసుకుని కాలుష్యానికి తాము కారణం కాకుండా ప్రకృతి వనరుల విధ్వంసానికి కారణం కాకుండా బాధ్యత వహించాలని దీంతో భూమికి ఏర్పడ్డ ముప్పును అడ్డుకోగలుగుతామని అన్నారు. ఆ దిశగా చేసే కార్యక్రమాల అమలుకే ఈ 'బజరంగ్ పర్యావరణ పరిరక్షణ శపథం' అని పేర్కొన్నారు. బజరంగ్ జగన్నామ సంక్షేమ సంవత్సర కార్యక్రమాల్లో భాగంగా రానున్న సంవత్సర కాలంలో విస్తృతంగా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బజరంగ్ ఫౌండేషన్ డైరెక్టర్లు సిద్ధినేని శ్రీనివాసరావు, జి.సుబ్బారావు, ప్రాజెక్టు మేనేజర్ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.


బజరంగ్ సిబ్బంది, శ్రామికులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ

కేంద్ర పథకాలతో రైతులకు మేలు

కేంద్ర మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్

తూములూరు(కొల్లిపర): భారత దేశంలో రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలనే ఉద్దేశంతో ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ ఫార్మర్ ప్రొడ్యూసర్(రైతు ఉత్పాదుకుల సంఘం) ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ తెలిపారు. గ్రామంలో ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రైతుల కోసం కేంద్రం అనేక పథకాలు అమలు చేస్తోందని చెప్పారు.


రైతులతో మాట్లాడుతున్న మంత్రి భారతి ప్రవీణ్ పవార్

14న వారాహి యాత్రకు భారీ ఏర్పాట్లు

జనసేన పీఏసీ చైర్మన్ మనోహర్

గుంటూరు ఎడ్యుకేషన్: జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఈనెల 14న చేపడుతున్న వారాహి యాత్రకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. గుంటూరు లాడ్జి సెంటర్లోని పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. అన్నవరం శ్రీసత్యనారాయణ స్వామిని దర్శించుకున్న అనంతరం కత్తిపూడి నుంచి వారాహి యాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు.

పూజల పేరుతో మోసం..

ఎస్పీ స్పందనలో ఓ బాధితురాలి అర్జీ

'ఇటీవల ఇంట్లో దీపారాధన చేస్తుండగా దేవుని చిత్రపటాలు కాలిపోయాయి. దీంతో ఏదైనా నష్టం వాటిల్లుతుందనే ఉద్దేశతో ఇటీవల ఓ మంత్రాలయానికి వెళ్లాను. అక్కడ నుంచి ఆటోలో ఇంటికి వస్తుండగా, దీపారాధన విషయమై ఆటోడ్రైవర్‌తో మాట్లాడాను. దీంతో అతను కొత్తపేటలో ప్రముఖ గురువు వద్దకు తీసుకెళ్లాడు. పూజలు నిర్వహిస్తే దోషం పోతుందనే సాకుతో రూ.28 వేలు వసూలు చేశాడు. ఈ క్రమంలో పూజకు వెళ్లినప్పుడు బంగారు ఆభరణాలపై అతడి కన్నుపడింది. మాయ మాటలు చెప్పడంతో ఏప్రిల్ మొదటి వారంలో రూ.13 లక్షలు ఇచ్చాను. డబ్బుల గురించి నిలదీస్తుంటే పూజలు చేయడం వల్లే నువ్వు ప్రాణాలతో బయటపడ్డావని, నువ్వు రక్తం కక్కి చనిపోతావని బెదిరిస్తున్నారని' గుంటూరుకు చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేసింది.

నగరంపాలెం: స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయ(డీపీఓ) ఆవరణలోని స్పందన హాల్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక- స్పందన(గ్రీవెన్స్) నిర్వహించారు. జిల్లా ఎస్పీ కె.ఆరిఫ్‌హఫీజ్ బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదిదారుల సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత సబ్ డివిజన్లు, పోలీస్‌స్టేషన్ల పోలీస్ అధికారులతో ఫోన్‌లో, జూమ్ ద్వారా మాట్లాడారు. గ్రీవెన్స్ నుంచి వచ్చే ఫిర్యాదులను చట్ట పరిధిలో న్యాయం చేయాలని సూచించారు. ఏఎస్పీ (క్రైం) శ్రీనివాసరావు, డీఎస్పీలు ఉమామహేశ్వరరెడ్డి(పశ్చిమ) శ్రీనివాసరావు(డీసీఆర్‌బీ), కేసీహెచ్.రామారావు(దిశ పీఎస్), ప్రకాష్‌బాబు(క్రైం), సుభాష్(ఎస్‌బీ) అర్జీలు స్వీకరించారు.


మహిళల సమస్యలు వింటున్న జిల్లా ఎస్పీ ఆరిఫ్‌హఫీజ్, పక్కన ఏఎస్పీ శ్రీనివాసరావు

సత్తాచాటిన గుంటూరు జిల్లా ఎడ్లు

స్వర్ణలో రాష్ట్రస్థాయి పోల్‌రాధా ఎడ్ల పోటీలు

కారంచేడు: గ్రామ దేవత స్వర్ణమ్మతల్లి తిరునాళ్లను పరస్కరించుకొని ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి జూనియర్ నాటు ఎడ్ల పోల్‌రాధా (ఒంగోలు జాతి) పోటీల్లో గుంటూరు జిల్లాకు చెందిన ఎడ్ల జత సత్తా చాటాయి. సోమవారం వేకువజాము వరకు జరిగిన పోటీల్లో నిర్ణీత 10 నిమిషాల వ్యవధిలో గుంటూరు జిల్లా ప్రత్తిపాడుకు చెందిన పమిడి అంజయ్య చౌదరికి చెందిన ఎడ్ల జత 2478.9 అడుగుల దూరం లాగి తన సత్తా చాటి మొదటి బహుమతిని (రూ.30,116లు) కైవసం చేసుకున్నాయి. రెండో బహుమతిని ప్రకాశం జిల్లా మడనూరుకు చెందిన బత్తుల వంశీకృష్ణారెడ్డికి చెందిన ఎడ్ల జత 2400 అడుగుల దూరం లాగి రూ.20,116 సంపాదించాయి. బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం పగడంవారిపాలేనికి చెందిన కుంచాల వేదశ్రీ - లతారెడ్డిలకు చెందిన ఎడ్ల జత 2179.5 అడుగుల దూరం లాగి తృతీయ స్థానం రూ.12,116లు సాధించాయి. బాపట్ల జిల్లా పోతురాజు కొత్తపాలేనికి చెందిన కావూరు వెంకటేశ్వరరెడ్డికి చెందిన ఎడ్ల జత 2107.4 అడుగల దూరం లాగి నాలుగో స్థానం రూ1,116లు గెల్చుకున్నాయి. 16 జతల ఎడ్లు పోటీల్లో పాల్గొన్నాయి.

కారుణ్య మరణానికి అనుమతివ్వండి..

గుంటూరు వెస్ట్: స్థానిక అరండల్‌పేటకు చెందిన మాజీ యోగా గురువు, ఎలక్ట్రానిక్ వాహనాలు వ్యాపారి తన సమస్యల పరిష్కరించండి లేదా కారుణ్య మరణానికి అనుమతినివ్వండి అని సోమవారం స్పందనలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. బాధితుడు తెలిపిన వివరాలు.. 2020-21లో హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్‌కు 3 త్రీవీలర్ ఎలక్ట్రికల్ ఆటోలను అందజేశాడు. దీనికి సంబంధించి ఇంకా రూ.11 లక్షలు బకాయిలు రావాల్సి ఉంది. ఎన్ని సార్లు అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేదు. అయితే జిల్లా కలెక్టర్ స్పందించి వీలైనంత సాయం చేస్తానని హామీ ఇవ్వడంతో హరికిషన్ కొంత కుదుటుపడ్డాడు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ శాఖకు ఇచ్చిన ఆటోలకు సంబంధించి జిల్లా అధికారుల నుంచి ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగాయన్నారు. ఆత్మహత్య నేరమని తెలిసినా గత్యంతరం లేని పరిస్థితుల్లోనే ఇలా రావాల్సి వచ్చిందని కన్నీరు పెట్టుకున్నారు.


స్పందనలో ప్ల కార్డుతో హరికిషన్

పర్యావరణానికి ప్లాస్టిక్ ముప్పు

పోక్సో కోర్టు జడ్జి కె.సీతారామకృష్ణారావు

గుంటూరు లీగల్: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. పోక్సో కోర్టు న్యాయమూర్తి కె.సీతారామకృష్ణారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పర్యావరణానికి ప్లాస్టిక్ ముప్పు పొంచిఉందని చెప్పారు. ప్లాస్టిక్‌ను పూర్తిగా నిలువరించిన నాడే మానవ జీవితం ఆనందమయం అవుతుందన్నారు. మొక్కలు నాటడం ద్వారా కొంత మేర పర్యావరణాన్ని కాపాడుకోవచ్చన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఇన్‌చార్జి కార్యదర్శి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎ.అనిత మాట్లాడుతూ చెట్లను పెంచడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో డీఎల్ఎస్ఏ డిఫెన్స్ కౌన్సిల్ కె.జీవరత్నం, డెప్యూటీ డిఫెన్స్ కౌన్సిల్ ఇల్లా మధుబాబు, ప్యానల్ అడ్వకేట్లు సుబ్బయ్య, నవీన్, కాళిదాసు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న న్యాయమూర్తులు సీతారామకృష్ణారావు, అనిత

మెడికల్ టెక్నీషియన్ పోస్టులకు దరఖాస్తులు

గుంటూరు మెడికల్: ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు 108 జిల్లా మేనేజర్ నాగదీప్ సోమవారం తెలిపారు. బీఎస్సీ బయాలజీ, బీఎస్సీ నర్సింగ్, బీఎస్సీ బయోకెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, బీ ఫార్మసీ విద్యార్హత ఉండి, 35 ఏళ్లలోపు ఉన్నవారు అర్హులన్నారు. తాడికొండ, తుళ్లూరు, ప్రత్తిపాడు, తెనాలి, మంగళగిరి, ఫిరంగిపురం ప్రాంతాల్లో విధులు నిర్వహించాల్సి ఉందన్నారు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు జూన్ 10వ తేదీలోగా బయోడేటా, సర్టిఫికెట్లను గుంటూరు.రిక్రూట్‌మెంట్.ఎయిమ్స్- జీమేయిల్.కామ్‌కు దరఖాస్తులు పంపాలన్నారు. వివరాలకు 9154771192 నంబరులో, గుంటూరు డీఎంహెచ్‌ఓ రెండో అంతస్తులోని 108 కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

రౌడీషీటర్ హత్యకేసులో నిందితుల అరెస్ట్

వివరాలు వెల్లడించిన డీఎస్పీ జనార్ధనరావు

తెనాలిరూరల్: రౌడీషీటర్ మట్టే ప్రశాంత్ హత్య కేసును త్రీ టౌన్ పోలీసులు ఛేదించారు. స్థానిక త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను డీఎస్పీ బి.జనార్ధనరావు వెల్లడించారు. పాండురంగపేటకు చెందిన మట్టే ప్రశాంత్‌పై త్రీ టౌన్ పీఎస్‌లో రౌడీషీట్ ఉంది. ప్రశాంత్ తల్లి జయలత పాండురంగపేటలో ఉంటుండగా, అతడి భార్య ఇద్దరు పిల్లలతో కలసి ప్రస్తుతం భీమవరంలో ఉంటోంది. ప్రశాంత్ తల్లి జయలతకు వీరి ఇంటి పక్కనే నివసించే రెడ్డి ఆదిలక్ష్మి, వేల్పూరి వెంకటేశ్వరరావు, గండికోట సాంబశివరావు మరి కొందరితో గత ఏడాది ఘర్షణ జరిగింది. వీరంతా కలసి జయలతపై దాడి చేసి కొట్టడంతో ఆమె త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ప్రస్తుతం ఈ కేసు కోర్టులో విచారణలో ఉండగా నిందితులంతా వాయిదాలకు తిరుగుతున్నారు. ఆ కేసులో రాజీకి రమ్మని కోరగా ప్రశాంత్ నిరాకరించడంతో పాటు రాజీకి రావాలంటే డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. పదే పదే కోర్టు వాయిదాలకు తిరగడంపై విసిగి పోయిన ఆదిలక్ష్మి.. రాజీకి రాకుండా ఇబ్బంది పెడుతున్న ప్రశాంత్‌ను అడ్డుతొలగించుకోవాలని భావించి తమతో పాటు కేసులో నిందితులుగా ఉన్న వేల్పూరి వెంకటేశ్వరరావు, గండికోట సాంబశివరావులను సంప్రదించింది. కొంతకాలంగా గుంటూరులో ఉంటున్న ప్రశాంత్, తల్లిని చూసేందుకని తెనాలి రాగా ఈ నెల ఒకటో తేదీన పథకం ప్రకారం వేల్పూరి వెంకటేశ్వరరావు, గండికోట సాంబశివరావు కలసి పాండురంగపేటలోని పద్మావతి కల్యాణ మండపం సమీపంలో ఉన్న ప్రశాంత్‌ను కత్తులతో నరికి హత్య చేశారు. దీనిపై మృతుడి తల్లి జయలత ఫిర్యాదు మేరకు త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా హత్యకు పాల్పడిన వేల్పూరి వెంకటేశ్వరరావు, గండికోట సాంబశివరావు సహా హత్యకు కుట్ర చేసిన రెడ్డి ఆదిలక్ష్మిని అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి మోటార్ బైక్‌తో పాటు హత్యకు ఉపయోగించిన కత్తులను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ జనార్ధనరావు తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసిన త్రీ టౌన్ సీఐ యు.శ్రీనివాసులు, ఎస్ఐ విజయ్ కుమార్, సిబ్బంది రంజిత్, అంకయ్యలను డీఎస్పీ అభినందించారు.


వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ జనార్ధనరావు, పక్కన సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ విజయ్‌కుమార్

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

LAND FOR SALE
■ ప్రకాశం జిల్లా త్రిపురాంతకమునందు 10 ఎకరముల భూమి అమ్మబడును. కావలసిన వారు సంప్రదించగలరు. Cell No: 9849849311.

TOLET COMMERCIAL
■ గుంటూరు కొత్తపేట 1వలైను డాక్టర్స్ ప్లాజా ఎదురుగా గల బిల్డింగ్‌లోని 1వ ఫ్లోర్ (2500Sft) క్లినిక్స్, హాస్పిటల్స్‌కి అద్దె/లీజుకు కలదు. 9885362138, 9966877860

SERVICES

CHANGE OF NAME
■ I Pathan Asifa Khan (Old Name), W/o. Masood Basha, House Wife, R/o. D.No.13-4-6/51B, Vengalareddy Colony, Near Kunta, Narasaraopet Town, Palnadu Dist. A.P. My Name has been changed to Shaik Asifa (New Name). Here after my Name is known as Shaik Asifa
■ Gade Sreenivasa Reddy (Old Name) S/o Gade Hanimi Reddy, R/o D.No: 2-54 Main bazar, Vitamrajupalli, Vinukonda, Guntur have changed my name to Gade Srinivasa Reddy. Hereafter my name is known as GADE SRINIVASA REDDY

GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 81818 97978
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 90009 92521

WANTED
■ గుంటూరు ఆటోనగర్‌లోని పెట్రోల్ బంక్ నందు పనిచేయుటకు పంప్‌బాయ్స్, పంప్‌గరల్స్ మరియు సూపర్‌వైజర్స్ అర్జెంటుగా కావలెను. మంచిజీతం. Day/night డ్యూటీ కలవు. 9290408306, 8074546302
■ నిడుముక్కల, తాడికొండ, మోతడక పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. డ్యూటీ:12గం॥లు, వ:50సం॥లోపు, Qul: 10th/Inter జీ:12000-13000 7288909727
■ గుంటూరు ఆటోనగర్ మా సంస్థ నందు పని చేయుటకు ఈ క్రింది ఉద్యోగులు కావలయును. Tata Ace Driver, హెల్పర్లు, వాచ్‌మెన్. 9347433899
■ Wanted Qualified Hindi Teacher for 1 to 9 classes, P.S. teacher for 8, 9 & and 10 classes and pre - primary class teachers at Old Guntur. 9852975255

■ Wanted Qualified, Experienced Teachers Class 10 Hindi, Pre primary and primary Computer Education for New Kennedy High School, Mangalagiri. 7993409110 / 9866685689
■ Degree / B.Tech చదివి ఖాళీగా ఉన్నట్లయితే MCA Registered Company నందు జాబ్స్ కలవు. Software Jobs and Training కూడా కల్పించబడును. 8142088308.
■ Wanted Male Administrative Officers and Academic incharges, Qualification any Degree / B.Tech. Must be Married Salary Upto: 30,000/- place of work Guntur. Master Minds. Contact: 9100024059
■ గుంటూరు, బోయపాలెం, మార్టూరు సమీపంలో గల ప్రముఖ స్పిన్నింగ్ మిల్స్‌లో సెక్యూరిటి గార్డ్స్ కావలయును. ఉచిత వసతి, సబ్సిడీ భోజన సదుపాయం కలదు. 9848091341, 9848176956
■ నిరుద్యోగులకి వ్యాపారస్తులకి, గృహిణులకి రిటైర్డ్ ఉద్యోగస్తులకు మంచి ఆదాయాన్ని పొందే గొప్ప సువర్ణ అవకాశం 9100228505
■ LTD కంపెనీల్లో డేటాఎంట్రీ, రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, సూపర్వైజర్స్, అకౌంటెంట్స్, ఆఫీస్ ఇన్‌చార్జెస్, రిసెప్షన్, ఆఫీసుబాయ్స్, హెల్పర్స్ Q: 10th-PG, జీ: 10-20వేలు. Ph: 7993976590
■ గుంటూరు బస్టాండ్ దగ్గర ఆఫీస్ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. Qly: 10th - Degree, Salary: 8000-9000/- T: 9 AM-6 PM. 9989398775
■ సత్తెనపల్లి నందు పనిచేయుటకు డేటా ఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. అర్హత: 10th, ఇంటర్, డిగ్రీ మరియు మినిమమ్ కంప్యూటర్ నాలెడ్జ్. 7013884058, rameshchava6666@gmail.com
■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్‌టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684
■ మా కంపెనీ LED బల్బులు మీ ఇంటివద్దనే ఉండి ఫిట్‌చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000- 20,000/- వరకు సంపాదించే అవకాశం. వివరాలకై 6302029437
■ ప్రముఖ కంపెనీలో ఉద్యోగం చేయుటకు సేల్స్ మేనేజర్స్ మరియు టెలికాలర్స్ కావలెను. పార్ట్‌టైమ్ కూడా కలదు. గృహిణులకు ప్రాధాన్యత. సంప్ర॥ 7013728311
■ పంజాబ్ నేషనల్ బ్యాంక్ మెట్‌లైఫ్‌లో డిస్ట్రిబ్యూషన్ మేనేజర్స్, ఇన్సూరెన్స్ మేనేజర్స్, అడ్వైజర్స్ కావలెను: P/F వర్క్ ఫ్రమ్ హోమ్, ఫిక్స్‌డ్ శాలరీ+ఇన్సెంటివ్+కమిషన్, ఆన్‌లైన్ ట్రైనింగ్. 9949889400
■ బార్ & రెస్టారెంట్ నందు పనిచేయుటకు లిక్కర్ బాయ్స్, వెయిటర్స్, సప్లయర్స్, హెల్పర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. రూం+భోజన వసతి సౌకర్యం కలదు 8143198968, 9573271161
■ ప్రముఖ సంస్థ నందు గుంటూరు పనిచేయుటకు M/F కావలెను. అ: 7th-డిగ్రీ(P/F), వ: 18-35సం॥ జీ: 12,000-30,000 సంప్ర॥ 9666878510, 7013006991
■ Wanted Female Telecallers for an Educational Consultancy in Lakshmipuram Salary Range:10k to 15k, Qul: Degree. Cont: 9985145353

■ తెనాలిలోని ప్రముఖ దంత వైద్యశాల నందు ఫైర్‌సైడ్ లేడీ అసిస్టెంట్, వంట మనిషి మరియు ఆయాలు కావలెను. మంచి జీతం ఉ॥9గ॥ - సా॥ 9గం॥లోపు సంప్రదించండి. 08644228103
■ SWIGGY (స్విగ్గి)లో డెలివరీ బాయ్స్ కావలెను. P/T జాయినింగ్ బోనస్, రీజాయినింగ్ బోనస్ : 3000, శాలరీ: 18-27వేలు 8328232583, 8885556848
■ కేర్ టేకర్స్ కావలెను. గుంటూరులో మా ఇంట్లో నే ఉండి పెద్ద వయస్సుగల మగ వారికి ఇంటి వద్ద మరియు ఆఫీసు వద్ద బాగోగులు చూసుకొనుటకు ఏ బాదరబంది లేని మగవారు మాత్రమే కావలెను. జీతం: 12,000/- మరియు బోనస్: 40,000/- కనీసం 10వ తరగతి చదివి ఉండవలెను. భోజనం వసతి కల్పించబడును. వివరములకు 9010288252, ఫోన్ నెంబరును సంప్రదించగలరు.
■ ఇంటర్‌నెట్ షాపు నందు ఫుల్‌టైం, పార్ట్‌టైం పనిచేయుటకు అనుభవం కలిగిన యువతి, యువకులు కావలెను. నాజ్ సెంటర్, గుంటూరు సెల్ : 9885018881
■ Wanted Exp, Dedicated, Hardworker & inspirable teachers to teach Nur - 5th Lady Teachers & 6th - 10th (Subject Teachers), Lady Clerks, DTP & Computer Operator. GKR High School, A.T. Agraharam, Patabhipuram, GNT. Ph : 98850 28725, 94937 65964
■ Wanted Field Collection Executives in Narasaraopet, Chilakaluripet, Sattenapalli, Guntur, Bapatla & Tenali. Experienc Preffered. Salary + Incentives. 99499 72701, 90525 24750, 91829 01559.
■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా రోజుకు 50 మెసేజ్‌లు పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్‌చేయండి. 9679638520, 90598 33520.
■ హైదరాబాద్ లో బేబికేర్, పేషెంట్ కేర్, ఇంటిపని, వంటపని చేయుటకు అర్జెంటుగా కావలెను. జీతం: 15-25వేలు, రూం+మీల్స్ ఫ్రీ.12 Hrs. & 24/7 Hrs. ఫోన్ : 9701155505.
■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్సును చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ:16K-18K. విజయవాడ. Ph: 9640528899, 9640643899.
■ Job Vacancy: Age:18 to 30, 10th to Any Degree, Office Job 18000 to 25000/- work from home 15000 to 18000/- ✆ 8712008071.

సాక్షి క్లాసిఫైడ్స్ గుంటూరు ఎడిషన్ రూ.475/-
గుంటూరు
97030 13015
97034 67843
92904 02000

ఇండియన్ బ్యాంక్ Indian Bank ALLAHABAD BANKING THAT'S TWICE AS GOOD
బ్రాడీపేట బ్రాంచి, పి.బి.నెం.225, డి.నెం. 5-37-57, 4/1, బ్రాడీపేట, గుంటూరు-522002.
APPENDIX-IV-A [See Proviso to rule 8(6)]
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
[illegible]

రిజర్వు ధర	రూ.17,00,000/-
బయానా మొత్తం	రూ.1,70,000/-
ఇ-వేలం	తేది: 26.06.2023
	IDIB50316485429A

తేది: 05-06-2023

ఇండియన్ బ్యాంక్ Indian Bank ALLAHABAD BANKING THAT'S TWICE AS GOOD
బ్రాడీపేట బ్రాంచి, పి.బి.నెం.225, డి.నెం. 5-37-57, 4/1, బ్రాడీపేట, గుంటూరు-522002.
APPENDIX-IV-A [See Proviso to rule 8(6)]
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
[illegible]

రిజర్వు ధర	రూ.29,00,000/-
బయానా మొత్తం	రూ.2,90,000/-
ఇ-వేలం	తేది: 26.06.2023
	IDIB7080481444A

తేది: 05-06-2023